జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 9-8-2026 www.prajajyothinews.com పేజీలు : 8

# ఇక్కత్ వైభవం.. పల్లె పరిమళం..
# పోచంపల్లిలో 'ఎక్స్‌పీరియన్స్ పోచంపల్లి'

-పోచంపల్లి ఇక్కత్ చూసి మురిసిన విదేశీ ప్రతినిధులు

-పోచంపల్లిలో అపూర్వ అనుభూతి : మిస్ ఆసియా రేష్మి ఠాకూర్





**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 8(ప్రజాజ్యోతి):**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోచంపల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా 'ఎక్స్‌పీరియన్స్ పోచంపల్లి' కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోచంపల్లి ఇక్కత్ చేనేత కళ, గ్రామీణ జీవన విధానం, తెలంగాణ సంప్రదాయాలు, ఆహార సంస్కృతిని దేశ, విదేశీ సందర్శకులకు ప్రత్యక్షంగా పరిచయం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మిస్ ఆసియా రేష్మి ఠాకూర్, మల్టీనేషనల్ కంపెనీల ఉన్నతస్థాయి అధికారులు, ఫ్రాన్స్ కాన్సులేట్ ప్రతినిధులు, వివిధ సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పోచంపల్లిలోని టూరిజం పార్కుకు చేరుకున్న సందర్శకులకు స్థానిక సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. ఇక్కత్ దారాలతో తయారు చేసిన మాలలను అలంకరించి..

మిగతా 2లో...

# శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు

**రహదారి పనులు ఎక్కడివక్కడే !**

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో చిత్తడిగా మారిన వెలుగుపల్లి ప్రధాన రహదారి**

**నరకయాతన పడుతున్న వాహనదారులు**

**తుంగతుర్తి, ఆగస్టు 8:(ప్రజా జ్యోతి):**
తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుంచి వెలుగుపల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై అడుగడుగునా గుంతలు..

మిగతా 8లో...





# నాగార్జునసాగర్‌లో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

- అధికారులతో కలిసి ఏర్పాటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్
- కృష్ణానది ఒడ్డున ఉన్న విజయ్ విహార్ ప్రాంగణంలో మహా యాగం

మిగతా 6లో...



# రేవంత్ రాకతోనే రాష్ట్రానికి అరిష్టం..

మిగతా 7లో...

- 24 గంటల ఉచిత కరెంటు ఏమైంది
- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ నమ్మకద్రోహంపై హాలియాలో బీఆర్ఎస్ రాస్తారోకో

# ఇక్కత్ వైభవం.. పల్లె పరిమళం.. పోచంపల్లిలో 'ఎక్స్‌పీరియన్స్ పోచంపల్లి'

**-పోచంపల్లి ఇక్కత్ చూసి మురిసిన విదేశీ ప్రతినిధులు**

**-పోచంపల్లిలో అపూర్వ అనుభూతి- మిస్ ఆసియా రేష్మి ఠాకూర్**







**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 8(ప్రజాజ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోచంపల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా 'ఎక్స్‌పీరియన్స్ పోచంపల్లి' కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోచంపల్లి ఇక్కత్ చేనేత కళ, గ్రామీణ జీవన విధానం, తెలంగాణ సంప్రదాయాలు, ఆహార సంస్కృతిని దేశ, విదేశీ సందర్శకులకు ప్రత్యక్షంగా పరిచయం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మిస్ ఆసియా రేష్మి ఠాకూర్, మల్టీనేషనల్ కంపెనీల ఉన్నతస్థాయి అధికారులు, ఫ్రాన్స్ కాన్సులేట్ ప్రతినిధులు, వివిధ సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పోచంపల్లిలోని టూరిజం పార్కుకు చేరుకున్న సందర్శకులకు స్థానిక సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. ఇక్కత్ దారాలతో తయారు చేసిన మాలలను అలంకరించి, తిలకధారణ చేసి ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం సందర్శకులను వివిధ బృందాలుగా విభజించి స్థానిక గైడ్ల సహాయంతో పోచంపల్లి ఇక్కత్ కళా వైభవాన్ని పరిచయం చేశారు. నూలు నుంచి వస్త్రం వరకు.. ఇక్కత్ తయారీపై అవగాహనస్థానిక గైడ్లు పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల చరిత్ర, ప్రత్యేకతలను సందర్శకులకు వివరించారు. ఫ్రేమ్ మగ్గాలు, గుంత మగ్గాలను ప్రత్యక్షంగా చూపిస్తూ ఇక్కత్ వస్త్రాల తయారీ ప్రక్రియను వివరించారు. నూలు తయారీ నుంచి రంగులు అద్దడం, డిజైన్ల రూపకల్పన, నేయడం, చివరకు అందమైన ఇక్కత్ వస్త్రంగా తయారయ్యే వరకు ప్రతి దశను సందర్శకులు ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం నేత కార్మికుల ఇళ్లను సందర్శించిన బృందాలు అక్కడ జరుగుతున్న ఇక్కత్ వస్త్రాల తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించారు. చేనేత కార్మికులతో ముచ్చటించి వారి వృత్తి, జీవన విధానం, ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. తరతరాలుగా పోచంపల్లి నేతన్నలు కొనసాగిస్తున్న చేనేత కళా నైపుణ్యాన్ని చూసి సందర్శకులు ప్రశంసలు వ్యక్తం చేశారు. తెలంగాణ సంప్రదాయ భోజనంతో ఆతిథ్యంపోచంపల్లి పర్యటనలో భాగంగా సందర్శకులకు తెలంగాణ సంప్రదాయ వంటకాలతో ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక ఆహార సంస్కృతి, వంటకాల ప్రత్యేకతలను వారికి పరిచయం చేశారు. సంప్రదాయపద్ధతిలోఅందించినభోజనాన్నిసందర్శకులుఆస్వాదిస్తూస్థానికఆహారసంస్కృతిపైఆసక్తికనబరిచారు. శివారెడ్డిగూడెంలోగ్రామీణజీవనశైలినిఆస్వాదించిన సందర్శకులుఅనంతరం సందర్శకులు శివారెడ్డిగూడెం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. అక్కడ వ్యవసాయ పనులు, గ్రామీణ జీవన విధానాన్ని పరిశీలించారు. వ్యవసాయ కూలీలతో కలిసి ఆటపాటల్లో పాల్గొని ఉల్లాసంగా గడిపారు. గ్రామీణ వాతావరణం పంట పొలాలు, స్థానికుల ఆతిథ్యం సందర్శకులను ఆకట్టుకున్నాయి. మొత్తంగా పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల తయారీ విధానం, నేత కార్మికుల జీవన విధానం, తెలంగాణ సంప్రదాయ భోజనాలు, స్థానిక సంస్కృతి, గ్రామీణ జీవనశైలిని ఒకే వేదికపై అనుభవించే అవకాశం కల్పించడంపై సందర్శకులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పోచంపల్లి ఇక్కత్ కళకుఅంతర్జాతీయస్థాయిలోమరింతగుర్తింపులభించేఅవకాశంఉందనివారుఅభిప్రాయపడ్డారు. అధికారుల పర్యవేక్షణలో కార్యక్రమంకార్యక్రమాన్ని చేనేత, జౌళి శాఖ యాదాద్రి జిల్లా సహాయ సంచాలకులు ఏ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శాఖ సిబ్బంది పర్యవేక్షించారు. టూరిజం కన్సల్టెన్సీ ప్రతినిధి సాహితీ, ఎన్. ఐ. యు.ఎమ్ ప్రతినిధి నిత్య కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమానికి పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం, సహకార సంఘం అధ్యక్షులు భారత లవకుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలు

**- ఎ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారు వెంకటేశ్వర్లు**




**మిర్యాలగూడ, ఆగస్టు 08,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వాలు దేశంలో నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్నాయని ఎ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారీ వెంకటేశ్వర్లు ఆరోపించారు. శనివారం మిర్యాలగూడ లో నిర్వహించిన 12వ, నియోజకవర్గమహాసభలో ఆయన ముఖ్యఅతి థిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేపర్ల లీ కులు అవినీతి ఆరోపణ లు ఎదుర్కొంటున్నారని ఆర్ఎస్ఎస్,బిజెపిల మతతత్వ రాజకీయాల కారణంగా దేశంలో ఆందోళనచెలరేగుతున్నాయనివిమర్శించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ పౌరులను కాక్రోచ్ లని సంబోధించి దేశంలోని నిరుద్యోగ యువతను వీధుల్లోకి లాగిందని అన్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ నుండి చలో పార్లమెంట్ చేపట్టి పార్లమెంటు గేట్లు మూసి వేసే విధంగా పోరాటం సాగడం గమనార్హం మన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందనిఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థ లైన రైల్వే,విమానయ, టెలికం రక్షణ రంగాలను సైతం ప్రైవేటు పరం చేయటం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అవకాశాల కల్పన కోసం నూతన పరిశ్రమలనునెలకొల్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో నూతన పరిశ్రమల ఏర్పాటు కోసం ఏఐవైఎఫ్ విస్తృత పోరాటాలు చేపట్టాలని కోరారు. స్థానికపరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ మహాసభకు ఆకారపు లోకేష్ అధ్యక్షత వహించగా, మహాసభలో గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షుడు లింగా నాయక్, సిపిఐ మండల కార్యదర్శులు రామలింగం,యాదగిరి, ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు పోస్క పరమేష్,జిల్లా యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాత ఇనుము వ్యాపారి అదృశ్యం..కేసు నమోదు



**మిర్యాలగూడ, ఆగస్టు 08,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణం లోని తాళ్లగడ్డకు చెందిన పాత ఇనుము వ్యాపారి బత్తుల సైదారావు (45) అదృశ్యమైనట్లు ఆయన భార్య లక్ష్మి శనివారం వన్ టౌన్ పోలీసులకు పిర్యాదు చేసింది. సిఐ ఎం. నాగభూషణరావు తెలిపిన వివరాల మేరకు సైదారావు ఈనెల 7న ఉదయం సుమారు 08:25 గంటల సమయంలో పనిమీద బయటకు వెళ్తున్నానని తన భార్యకు చెప్పి ఇంటి నుండి వెళ్లాడు. అప్పటి నుండి ఇప్పటివరకు తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో విచారణ చేసినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సి ఐ తెలిపారు. సైదారావు సుమారు 5 అడుగుల 2 అంగుళాల ఎత్తు కలిగి, చామన ఛాయ రంగులో ఉంటాడని, ఇంటి నుండి వెళ్లేటప్పుడు గ్రే కలర్ షర్ట్ మరియు వైట్-బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. సైదారావు ఆచూకీ తెలిసినవారు, లేదా ఎక్కడైనా అతను కనిపించినట్లయితే వెంటనే మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సి ఐ (8712670149) లేదా ఎస్ ఐ (8121370505) నెంబర్లు కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

# నేర రహిత సమాజమే లక్ష్యం

**- సీసీ కెమెరాల ఏర్పాటుతోనే ప్రజలకు పూర్తి రక్షణ**

**- ఎస్ఐ బండి.సాయి ప్రశాంత్ పిలుపు**



**హాలియా,ఆగస్టు8(ప్రజాజ్యోతి):** సమాజంలోనేరాలనుఅరికట్టడానికి,అసాంఘిక శక్తుల ఆటకట్టించడానికి ప్రతి ఒక్కరూ తమ నివాసాలు,వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని హాలియా సబ్ ఇన్‌స్పెక్టర్ బండి.సాయి ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు. ఆధునిక కాలంలో నేర పరిశోధనలో సీసీ కెమెరాలు మూడో కన్నుగా వ్యవహరిస్తూ, పోలీసు రక్షణ వ్యవస్థకు వెన్నుముకగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సీసీ కెమెరాల నిఘా ఉన్న చోట దొంగతనాలు, ఆకతాయిల వేధింపులు ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేందుకు నేరస్థులు భయపడతారని,ఇది ముందస్తు నేర నివారణకు ఎంతగానో దోహదపడుతుందని ఎస్ఐ తెలిపారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు నిందితులను, అనుమానాస్పద వాహనాలను త్వరితగతిన గుర్తించి కేసులను వేగంగా ఛేదించడంలో ఈ వీడియో ఆధారాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రజల ప్రాణ,ఆస్తుల రక్షణతో పాటు గ్రామాల్లో,పట్టణాల్లో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు కాలనీ సంఘాలు,వర్తకులు,సాధారణ ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రధాన కూడళ్ళు,దుకాణాలు,ఇళ్ల వద్ద ప్రాధాన్యతా క్రమంలో సీసీ కెమెరాలను అమర్చుకుని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

# హాలియాలో తాగునీటి సమస్యను తీర్చండి

**- మిషన్ భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరించండి**

**- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**



**హాలియా,ఆగస్టు8(ప్రజా జ్యోతి):** హాలియా మున్సిపాలిటీ పరిధిలో నిలిచిపోయిన భగీరథ తాగునీటి సరఫరాను పునరుద్ధరించి ప్రజల దాహార్తిని తక్షణమే తీర్చాలని మున్సిపల్ చైర్మన్ అధికారులకు సూచించారు. శుక్రవారం నల్లగొండలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా సాగునీటి మండలి సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడాతూ.. గత కొంతకాలంగా హాలియా పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా తీవ్రంగా నిలిచిపోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిష్టాత్మక జలసిరి కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీలో వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి వార్డుకు నీరు సమర్థవంతంగా చేరేలా సరఫరా వ్యవస్థలోని లోపాలను, సాంకేతిక సమస్యలను శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన సరిదిద్దాలని స్పష్టం చేశారు. నీటి సరఫరా లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని,ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి భగీరథ నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హాలియా మున్సిపాలిటీలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొనుటకు ప్రోత్సహించాలని మంత్రి కోమటిరెడ్డి కి చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

# నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదు

**-కేసుల దర్యాప్తులో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలి**

**చివ్వెంల పోలీస్‌స్టేషన్ వార్షిక తనిఖీలో డీఎస్పీ ప్రసన్నకుమార్**





**చివ్వెంల ఆగస్టు08(ప్రజాజ్యోతి):** నేరాలకు పాల్పడిన వారు ఏనాటికైనా చట్టపరమైన శిక్షను ఎదుర్కోక తప్పదని సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్ హెచ్చరించారు.కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని పోలీసు సిబ్బందికి సూచించారు.చివ్వెంల పోలీస్‌స్టేషన్‌ను శనివారం డీఎస్పీ ప్రసన్నకుమార్ వార్షికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది గౌరవ వందనంతో ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం స్టేషన్‌లోని వివిధ రికార్డులు,రిజిస్టర్లు,కేసు ఫైళ్లు,పెండింగ్ కేసులు,సిబ్బంది పనితీరు,ప్రజలకు అందిస్తున్న సేవలను డీఎస్పీ పరిశీలించారు.పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టుకు సమర్పించాలని ఆదేశించారు.అన్ని రికార్డులు,రిజిస్టర్లు,కేసు ఫైళ్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌చేయాలనిసూచించారు.సమస్యాత్మకప్రాంతాలు,రౌడీషీటర్లు,అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి శాంతిభద్రతలను కాపాడాలని తెలిపారు.రాత్రివేళ పెట్రోలింగ్,బీట్ పోలీసింగ్‌ను పెంచాలని,పాత నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు.మహిళలు,చిన్నారులపై జరిగే నేరాల కేసులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ బాధితులకు తగిన రక్షణ కల్పించాలని సూచించారు.వాహన తనిఖీలను ముమ్మరం చేయడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు.స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని,నేరాల నియంత్రణతో పాటు కేసుల దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగించాలని డీఎస్పీ సూచించారు.నేరాలకు పాల్పడే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని,నేరం చేసిన వారు ఎప్పటికైనా చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సిందేనని డీఎస్పీ ప్రసన్నకుమార్ స్పష్టం చేశారు.ప్రజలు తమ ఇళ్లు,వ్యాపార సంస్థలు,ప్రధాన కూడళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలని కోరారు.పోలీసులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.ఈ తనిఖీలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్,ఎస్ఐ మహేశ్వర్,ఎస్ఐ-2 వెంకన్నతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**పాలకవీడు, ఆగస్టు 8(ప్రజా జ్యోతి ):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మూడొందల డెబ్బై ఆరవ జయంతి జాతీయ ఉత్సవాలను జై గౌడ్ ఉద్యమం ఆధ్వర్యంలో ఆగస్టు 10 న సోమవారం ఉదయం పదకొండు గంటలకు రవీంద్రభారతి ప్రధాన ఆడిటోరియంలో జరుగుతున్నది. దేశవ్యాప్తంగా ఉన్న గౌడ ప్రముఖులు ప్రజాప్రతినిధులు,ఉద్యోగ సంఘాల నేతలు,వివిధ గౌడ సంఘాల నేతల పాల్గొననున్నారు.అందులో భాగంగా శనివారం పాలక వీడు మండల కేంద్రము లో జై గౌడ ఉద్యమం జిల్లా అధికార ప్రతినిధి బొల్లగాని సుబ్బు గౌడ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ సంఘ నాయకులు బొల్లగాని లింగయ్య గౌడ్, ఉయ్యాల దుర్గయ్య గౌడ్, చిన్న అచ్చయ్య గౌడ్, దుర్గయ్య గౌడ్,వీరబాబు గౌడ్,నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# రేవంత్ రాకతోనే రాష్ట్రానికి అరిష్టం

**- 24 గంటల ఉచిత కరెంటు ఏమైంది- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సంచలన వ్యాఖ్యలు**

**- కాంగ్రెస్ నమ్మకద్రోహంపై హాలియాలో బీఆర్ఎస్ రాస్తారోకో**



**హాలియా,ఆగస్టు8(ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచే రాష్ట్రానికి అరిష్టం పట్టుకుందని,ఆయన నిర్ణయాల వల్లే నేడు తెలంగాణలో తీవ్ర అనావృష్టి పరిస్థితులు నెలకొన్నాయని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.గత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రజలకు నెరవేర్చలేని హామీలిచ్చి, దేవుళ్లపై ఒట్టేసి మోసగించినందుకే ఈ దుస్థితి దాపురించిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వెంటనే కాశీకి వెళ్లి గంగానదిలో పుణ్యస్నానం ఆచరించి,రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే నాగార్జునసాగర్ నియోజకవర్గానికి రావాలని డిమాండ్ చేశారు.ఆ తర్వాతే కాంగ్రెస్ పార్టీ వర్షాల కోసం తలపెట్టిన వరుణ యాగంలో పాల్గొనాలని స్పష్టం చేశారు.వ్యవసాయ రంగానికి రోజుకు 18 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ హాలియాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం విస్తృత స్థాయిలో ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతాంగం తరలిరావడంతో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.గంటకు పైగా వాహనాలు ఎక్కడికక్కడ స్తంభించిపోవడంతో రంగంలోకి దిగిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రైతులతో చర్చలు జరిపారు. వ్యవసాయానికి ప్రతిరోజూ 18 గంటల పాటు నిర్విరామ విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో మాజీ ఎమ్మెల్యే రాస్తారోకోను విరమించారు.ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి దైవచింతనపై పూర్తి నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వరుణ యాగాన్ని తమ పార్టీ స్వాగతిస్తున్నప్పటికీ, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ అందిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కనీసం 12 గంటలు కూడా సరిగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సరఫరా చేసే కరెంటులోనూ ప్రతి ఆరు గంటలకు ఒకసారి కోతలు విధిస్తుండటంతో కనీసం పొలాలు తడిసే పరిస్థితి కూడా లేదని విమర్శించారు.గోదావరిలో జలాలు పుష్కలంగా ఉన్నప్పటికీ,కాళేశ్వరం పంపులను ఆన్ చేయకుండా కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యలకే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఆయన ఆరోపించారు.కాళేశ్వరం మోటార్ల ద్వారా నీటిని ఎత్తిపోస్తే సగం తెలంగాణ సస్యశ్యామలమవుతుందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగులు జలాల నెపంతో గోదావరి నీళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పనంగా తరలిస్తున్నారని మండిపడ్డారు. నీటి వనరులున్నా విద్యుత్ సరఫరా చేయకపోవడం వల్లే రైతాంగం తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు.జిల్లా విద్యుత్ శాఖ అధికారులు దిగివచ్చి హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు.కార్యక్రమంలో మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి రైతులు, మండల పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఐక్యంగా ఉందాం ఉద్యోగ భద్రత సాధిద్దాం

**-చర్చల్లో అంగీకరించిన అంశాలను అమలు చేయాలి**

**-ఆర్టీసీ డిపో వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్--సీఐటీయూ కరపత్రాల ఆవిష్కరణ**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 08(ప్రజాజ్యోతి):** ఆర్టీసీ కార్మికులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం--యాజమాన్యం చర్చల్లో అంగీకరించిన అన్ని అంశాలను అమలు చేయాలని టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్)--సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం సూర్యాపేట ఆర్టీసీ డిపో వద్ద "ఐక్యంగా ఉందాం.ఉద్యోగ భద్రత సాధిద్దాం.చర్చల్లో అంగీకరించిన అంశాలను అమలు చేయించుకుందాం" అనే నినాదంతో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం అమలు తర్వాత ఉద్యోగ భద్రతపై కార్మికుల్లో ఆందోళన పెరిగిందన్నారు. 2021లో జారీ చేసిన ఉద్యోగ భద్రత మార్గదర్శకాల్లోని లోపాలను తమ సంఘం వెలుగులోకి తెచ్చిందన్నారు. 2026 ఏప్రిల్‌లో అన్ని కార్మిక సంఘాలు నిర్వహించిన సమ్మె అనంతరం ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చిందని తెలిపారు.ఆర్టీసీ విలీనం,కార్మిక సంఘాల గుర్తింపు, పే స్కేల్‌కు 11 శాతం ఫిట్‌మెంట్, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై చర్చలు జరిగాయని చెప్పారు. ఉద్యోగ భద్రతకు ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించేందుకు కమిటీ ఏర్పాటు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని, జాప్యం అనంతరం ప్రస్తుతం కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్టీసీ రెగ్యులేషన్స్‌లో అవసరమైన సవరణలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, మోటారు వాహన చట్టంలోని సంబంధిత నిబంధనలను అమలు చేయాలని కోరారు. డిపో స్పేర్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 12న జరిగే బోర్డు సమావేశంలో అంగీకరించిన అంశాలన్నింటినీ ఆమోదించి అమలు చేయాలని కోరారు.డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మయ్య మాట్లాడుతూ చర్చల వివరాలతో కూడిన ప్రొసీడింగ్స్‌ను అన్ని కార్మిక సంఘాలకు అందించాలని, నష్టంలేని ఆర్టీసీ విలీనంతో సహా అంగీకరించిన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కోసం అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగరాజు,ఇంద్రయ్య, యల్లయ్య, శ్రీకాంత్, సంధ్య, సువర్ణ, అయోధ్య, వెంకన్న, నర్సింహా, రాము, ఖలీల్, స్వాతి, సరిత, రవి తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన విద్యుత్ స్తంభం తొలగింపు.. నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు

**హాలియా,ఆగస్టు8(ప్రజా జ్యోతి):** హాలియా పురపాలక సంఘం పరిధిలోని శాంతినగర్‌లో శనివారం తెల్లవారుజామున 4:40 గంటల ప్రాంతంలో ట్రాక్టర్ అదుపుతప్పి ఒక విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో స్థానికులు వెంటనే స్థానిక కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలుకు సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే ఆయన ఘటనా స్థలానికి చేరుకుని,విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేశారు.కౌన్సిలర్ ముత్యాలు పర్యవేక్షణలో విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి, విరిగిపోయిన



పాత స్తంభాన్ని తొలగించారు.దాని స్థానంలో నూతన విద్యుత్ స్తంభాన్ని నాటి,విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. తెల్లవారు జామునే వేగంగా స్పందించి ప్రమాదాన్ని నివారించడమే కాకుండా, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టినందుకు స్థానిక ప్రజలు కౌన్సిలర్‌తో పాటు విద్యుత్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది బద్రి శంకర్, చంద్ర,వంక శ్రీనివాస్,రమావత్ శ్రీను స్థానికులు పాల్గొన్నారు.

## వరి వేస్తే.. నష్టమే-ఆరు నెలలు లోటు వర్షపాతం

**-ప్రాజెక్టుల్లో నీటి లభ్యతపై స్పష్టత లేదు 2.35 లక్షల ఎకరాల్లో సాగు పెండింగ్**

**వరికి బదులు ఆరుతడి పంటలే మేలు-10 నుంచి 'రైతులతో మాట--పంట మార్పిడికి బాట' స్పెషల్ డ్రైవ్**

**-సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 08(ప్రజాజ్యోతి):** వర్షాభావ పరిస్థితులు వెంటాడుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగు చేసి నష్టపోవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.రానున్న ఆరు నెలల పాటు జిల్లాలో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశమున్నందున వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు.కలెక్టరేట్‌లో శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌తో కలిసి అధికారులతో ఎల్‌నినో ప్రభావం,వర్షపాతం,సాగునీటి పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. జూన్,జూలై నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని,రానున్న రోజుల్లోనూ వర్షాలు ఆశించిన స్థాయిలోకురిసేఅవకాశంలేదనితెలిపారు.నాగార్జునసాగర్,ఎస్సారెస్పీ తదితర ప్రాజెక్టుల్లో ప్రస్తుతం సమృద్ధిగా నీరు లేదని,నీటి విడుదలపై స్పష్టత లేదన్నారు.జిల్లాలోని 190 పెద్ద చెరువుల్లో చాలా వరకు 25 నుంచి 50 శాతం నీటి నిల్వలతోనే ఉన్నాయని,భూగర్భ జలాలు కూడా ఆశించిన స్థాయిలో రీచార్జ్ కావడం లేదని వివరించారు. **కోత సమయానికి నీళ్లు ఉండవ్!** ప్రస్తుతం వరి నాట్లు వేస్తే కోత సమయానికి నవంబర్,డిసెంబర్ నెలలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. అప్పటికి వర్షాలు లేకపోవడంతో పాటు ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గిపోతే వరి పంట ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. జిల్లాలో ఇంకా 2.35 లక్షల ఎకరాల్లో సాగు ప్రారంభం కావాల్సి ఉందని, రైతులు పరిస్థితులను అంచనా వేసుకుని పంట ఎంపిక చేసుకోవాలని సూచించారు.

**10 రోజుల పాటు అవగాహన డ్రైవ్:** పంట మార్పిడిపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 10 నుంచి 'రైతులతో మాట--పంట మార్పిడికి బాట' కార్యక్రమాన్ని 10 రోజుల పాటు స్పెషల్ డ్రైవ్‌గా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారికనీసం10మందిరైతులనువ్యక్తిగతంగాకలిసిప్రత్యామ్నాయపంటలపైఅవగాహనకల్పించాలన్నారు. తహసీల్దార్లు,ఎంపీడీవోలు,ఏఈఓలు,మహిళా సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.రైతు వేదికల ద్వారా కందులు, పెసర్లు, మినుములు, మొక్కజొన్న,వేరుశనగ,ఆయిల్‌పామ్,కూరగాయల సాగు ప్రయోజనాలను వివరించాలని సూచించారు.

**రైతులకు అండగా ఉంటాం:** వర్షాభావ పరిస్థితులపై రైతులు,ప్రజలు అధైర్యపడాల్సిన అవసరం లేదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ఈ నెల 10న నాగార్జునసాగర్‌లో యాదగిరిగుట్ట అర్చకుల ఆధ్వర్యంలో 'వరుణ యాగం' నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు,ఎమ్మెల్యేలు పాల్గొంటారని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తొండ గ్రామంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను ఎనిమిది నెలల్లో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్,ఇరిగేషన్ సీఈ నాగభూషణం,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## జంతుబలిలు ఆపివేయాలి

**- శాఖాహారమే అమృతాహారం**

**- ధ్యాన పిరమిడ్ కేంద్రం సభ్యులు సతీష్**



**నిడమనూరు,ఆగస్టు8 (ప్రజాజ్యోతి):** ప్రాణం పోసే శక్తి లేనప్పుడు ప్రాణం తీసే హక్కు ఎవరికి లేదని ధ్యాన పిరమిడ్ కేంద్రం సభ్యులు శనివారం సతీష్ అన్నారు. పండగల సందర్భంగా జంతుబలిలు చేయడం తగదని ఆయన హితవు పలికారు. పండగల వేళ జంతుబలిలకు వ్యతిరేకంగా ధ్యాన పిరమిడ్ కేంద్రం సభ్యులతో కలిసి కాలనీలో భారీ ర్యాలీ నిర్వహించి,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ శాకాహారం అమృత ఆహారమని,మాంసాహారాన్ని విడితేనే సమస్త జగత్తుకు హితం చేకూరుతుందని తెలిపారు. జీవహింసను విడనాడి అందరూ శాకాహారాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గురు సింగ్, కృష్ణారావు,రవి ధ్యాన పిరమిడ్ కేంద్రం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెన్షనర్ల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం

**- టాప్రా రాష్ట్ర నాయకుడు జగదీష్ చంద్ర**



**మిర్యాలగూడ, ఆగస్టు 08,( ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చలించక పోవడం, వాయిదాల మీద వాయిదాలు వేయడం పరిపాటిగా మారిపోయింది అని టాప్రా రాష్ట్ర నాయకుడు నూకల జగదీష్ చంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతుఉద్యోగులకు రాజ్యాంగబద్దంగా ఇవ్వాల్సిన డి ఏ లను ఇవ్వకుండా, ఏ రాష్ట్రం లో లేని విధంగా ఆరు బకాయిలు పెండింగ్ పెట్టారని,వాటిపరిష్కారందిశగాఅడుగులువేయకపోవడంవిచారకరమన్నారు. అధికారంలోకి రాగానే పెండింగ్ డిఏలు విడుదల చేస్తామని ఆరునెలల్లో కొత్త పిఆర్సీ అమలు చేస్తాని చెప్పింది కేవలం నినాదంగానే మిగిలిం దన్నారు.పిఆర్సి కమిటీ గడువును పొడిగిస్తు కాలంగడుపుతున్నారని 2023 జులై నుండి అమలు కావలసిన పిఆర్సికి మూడు ఏళ్లు విజయవంతంగా నిండినా ఇప్పటికి నివేదిక అందని ద్రాక్ష పండులాగానే మారిందన్నారు.ఇక పెన్షనర్ల బాధలు వర్ణనాతీతం అన్నారు. విరమణ చెంది రెండు సంవత్సరాలు గడిచినా రావలసిన బకాయిలు చేతికి అందకపోవడంతో వందకు పైగా గుండెలు ఆకస్మాత్తుగాఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎదురు చూసిన వారు మరణించడం వల్ల వారి కుటుంబాలు చిద్రమైనాయని వాపోయారు. చివరకు జూన్ 17న ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ పేరుతో ఒక సిఇఒ కొద్ది మంది ఉన్నతాధికారులు, ఇంకా కొంతమంది ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలిసి ఏర్పడిందని ఎంపికైన ఆసుపత్రులు వాటిలో సేవలందించేవిభాగాలతో కూడిన ఒక జాబితా విడుదలైనా అది చాలా అసమగ్రంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలపై పరిష్కారం చూపాలని కోరారు.

## కేటీఆర్ చేతుల మీదుగా బోనాల పాటలు విడుదల



**నాంపల్లి, ఆగస్టు, 08(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని దామెర గ్రామానికి చెందిన మండల పెద్దలు కుమార్తె ప్రణీత బోనాల పండుగ సందర్భంగా నూతనంగా చిత్రీకరించిన బోనాల పాటను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ఈ పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రణీత అఫీషియల్ యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించారు. అనంతరం ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామెర సహదేవ్, ఉప సర్పంచ్ కాటబోయిన శంకరయ్య, మండల పెద్దలు, గాజుల హరిబాబు, నక్క శ్రీనివాసులు, మంటిపెల్లి శివకుమార్, వల్లపు పర్వతాలు, సిరిపంగి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రత పించన్లకు దరఖాస్తులు ఆహ్వానం



**నాంపల్లి, ఆగస్టు, 08(ప్రజా జ్యోతి ):** అర్హులైన పౌరులందరూ వివిధ రకాల సామాజిక భద్రత పించన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని నాంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి బుర్రి శ్రీను వెల్లడించారు. పింఛను రకాలు మరియు నెలవారీ ఆర్థిక సాయం వివరాలు.. వికలాంగుల పింఛను, వితంతు మహిళల పింఛను ,ఒంటరి మహిళల పింఛను, కల్లు గీత కార్మికుల పింఛను, చేనేత కార్మికుల పింఛను, ఫైలేరియా బాధితుల పింఛను, డయాలసిస్ బాధితుల పింఛను అర్హత కలిగిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తప్పనిసరి పత్రాలు సమర్పించాలి. అర్హులైన లబ్ధిదారులు పూర్తి చేసిన దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శికి సమర్పించ గలరు. దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన మరియు డేటాబేస్ వెరిఫికేషన్ అనంతరం అర్హత ప్రకారం పింఛన్లు మంజూరు చేయబడతాయి. అర్హులైన ప్రతి ఒక్కరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరనైనది.

## ఖుదాబాక్స్ పల్లిలో ఘనంగా పండుగ సాయన్న జయంతి



మర్రిగూడ, ఆగస్టు 08(ప్రజా జ్యోతి ): మండలంలోని ఖుదాబాక్స్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రజాబంధు పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజాకార్లు, దొరల పెత్తందారీతనం, అవినీతికి వ్యతిరేకంగా పోరాడి పేదల హక్కుల కోసం నిలబడిన ధీరుడు సాయన్న అని నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షుడు యాట యాదగిరి, ఉపాధ్యక్షుడు బట్టు రవి, కార్యదర్శి పొట్ట గిరి, డైరెక్టర్ కారింగు కొండలు, పొట్ట లక్ష్మయ్య, పొట్ట నరసింహ, గుడిమల్ల సత్తమయ్య, శీను, రాజు, శివ, మహేష్, శేఖర్, ముదిరాజ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాల ఆవిష్కరణ



నార్కట్ పల్లి, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి): ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత అనేది దశాబ్దాల కల. ఆ కల గాని మీరు పోయిందేమో అనే ఆందోళనలతో ఉద్యోగాలు చేస్తూ వస్తున్నామని, తెలియని తప్పుకు కూడా వందల మంది పలువుతున్నారని, మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలు కోల్పోయే క్రమం పెరిగిందని, వీటన్నిటికీ చిక్కుబెట్టే ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులు కోరుతున్నారని స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ పేర్కొన్నారు. 2019లో 55 రోజుల చారిత్రాత్మక సమ్మె నేపథ్యంలో 2019 డిసెంబర్ నుంచి ఆర్టీసీ కార్మికుల పై ప్రభుత్వం ఆంక్షలు విధించిందని, కార్మిక సంఘాలను అనుమతించడం లేదని కనీసం వినతిపత్రాలు కూడా తీసుకోవడం లేదని వారు మాట్లాడారు.

## పిఆర్టీయు టిఎస్ అధ్యక్షులు,కార్యదర్శులు ఎన్నిక

నిడమనూరు, ఆగస్టు08(ప్రజాజ్యోతి):





నిడమనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పిఆర్టీయు టిఎస్ నిడమనూరు మండల అధ్యక్షులు పాంపాటి శ్రీనివాసులు అధ్యక్షతన పిఆర్టీయు టిఎస్ నిడమనూరులో సర్వసభ్య సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ఎన్నికల అధికారులుగా మంచి కంటి మధు, చెన్ను వెంకట్ రెడ్డి లు వ్యవహరించారు. నిడమనూరు మండల అధ్యక్షునిగా పాంపాటి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిధంగా పాంపాటి శ్రీనివాస్ 9వసారి ఏకగ్రీవంగా కావడం విశేషం. మండల ప్రధాన కార్యదర్శిగా నూతనంగా గుండ్లకోటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుక కావడం జరిగింది. అనంతరం అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పాంపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని పెండింగ్లో ఉన్న 6 డి ఏ లు, పిఆర్సి, సిపిఎస్ రద్దు కొరకు 01సెప్టెంబరు2026న ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి నాయకత్వాన హైదరాబాదులో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లావూరి వెంకన్న , మందా సైదులు,రా గౌతం ,నామినేటి వెంకట్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెండు మండలాల పరిధిలో కంచుగట్లగూడెం (గొల్లగూడెం)

**-ఒకే గ్రామం.. రెండు మండలాలు.. పరిపాలనా ఇబ్బందులతో ప్రజల అవస్థలు**

**-నాగారం మండలంలో అధిక ఓట్లు.జాజిరెడ్డిగూడెం మండలంలో మిగిలిన ఓట్లు**

**ప్రభుత్వ పథకాలు,- ధ్రువపత్రాలు, అధికారిక సేవలకు ఇబ్బందులు**

**-ఏ అధికారి వద్దకు వెళ్లాలో తెలియక ప్రజల అయోమయం**

**-గ్రామాన్ని పూర్తిగా ఒకే మండల పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి**



నాగారం ఆగస్టు 08 ప్రజాజ్యోతి: ఒకే గ్రామం కానీ రెండు మండలాల పరిధి. దీంతో కంచుగట్ల (గొల్లగూడెం) గ్రామస్థులకు పరిపాలనా ఇబ్బందులు తప్పడం లేదు. నాగారం మండల పరిధిలో ఉన్న ఈ గ్రామంలో సుమారు 200 ఓట్లు ఉండగా, అధిక సంఖ్యలో ఓట్లు నాగారం మండల పరిధిలో, మిగిలిన ఓట్లు జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. దీంతో ఒకే గ్రామానికి చెందిన ప్రజలు రెండు మండలాల పరిధిలో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.రెండు మండలాలతో ఇబ్బందులుగ్రామస్థులు తమ పరిపాలనా అవసరాల కోసం ఒక్కోసారి నాగారం, జాజిరెడ్డిగూడెం మండలాల అధికారులను సంప్రదించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, ధ్రువపత్రాలు, సంక్షేమ కార్యక్రమాలు, ఇతర అధికారిక సేవలు పొందే సమయంలో ఏ మండల కార్యాలయాన్ని సంప్రదించాలో స్పష్టత లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.ఒకే ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ పరిపాలనా విభజన కారణంగా రెండు మండలాల పరిధిలో ఉండటం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో అధికారులను సంప్రదించడం, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వ సేవలను సకాలంలో పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఒకే మండలంలోకి విలీనం చేయాలిప్రజల సౌకర్యం, పరిపాలనా సరళతను దృష్టిలో ఉంచుకుని కంచుగట్ల (గొల్లగూడెం) గ్రామాన్ని పూర్తిగా ఒకే మండల పరిధిలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో అధిక సంఖ్యలో ఓట్లు ఉన్న నాగారం మండల పరిధిలోనే మొత్తం గ్రామాన్ని విలీనం చేసేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఒకే గ్రామానికి రెండు మండలాల పరిధి అనే పరిస్థితికి ముగింపు పలికి, ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఇందిరా మహిళా శక్తి భవన పనులు వేగవంతం చేయాలి

**-గడువులోగా పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి**

**-సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 08(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం పరిశీలించారు.భవన నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన,పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.మహిళా సంఘాల సాధికారత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ భవనం అందుబాటులోకి వస్తే జిల్లాలోని మహిళా సంఘాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు.విద్యుత్ సరఫరా,తాగునీటి వసతి,పెయింటింగ్,ఫినిషింగ్ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్లను ఆదేశించారు.భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలకు ఇది వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ తనిఖీలో డీఆర్డీవో సన్యాసయ్యతో పాటు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మోడల్ స్కూల్ హాస్టల్‌లో వసతులపై "మున్సిపల్ చైర్మన్ ఆరా"

**విద్యార్థినుల భద్రతకు పెద్దపీట- మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం**

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి): పోచంపల్లిలోని మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందుతున్న వసతులు, సౌకర్యాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను కేర్‌టేకర్ మంగా ద్వారా అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లోని పలు అంశాలను స్వయంగా పరిశీలించి సమస్యలను నమోదు చేసుకున్నారు. అనంతరం



చైర్మన్ తడక వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను మెరుగుపరుస్తామని విద్యార్థినుల భద్రతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. హాస్టల్‌లో గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థినుల సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

# అంతర్జాతీయ సదస్సులో పాలకీడు వాసి

-"సస్టైనబుల్ ఎడ్యుకేషన్ 2026" పై పరిశోధనా పత్రం

- హైదరాబాద్ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రావుల కృష్ణయ్య



పాలక వీడు, ఆగస్టు 8(ప్రజా జ్యోతి): హైదరాబాద్ విశ్వవిద్యాలయం లోని సామాజిక శాస్త్రాల పాఠశాల, విద్య, విద్యా సాంకేతిక విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రావుల కృష్ణయ్య తన పరిశోధక విద్యార్థి సాక్షి తో కలిసి విశ్వవిద్యాలయం తరఫున 3వ అంతర్జాతీయ సస్టైనబుల్ ఎడ్యుకేషన్ సదస్సు (ఐసీఎస్ ఈ 2026)లో పాల్గొని తమ పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. వారు ".సమగ్ర, సాంస్కృతిక స్పందనాత్మక విద్యపై భవిష్యత్ ఉపాధ్యాయ విద్యావేత్తల అవగాహన: సుస్థిర అభివృద్ధికి నూతన దృక్పథం" అనే శీర్షికతో తమ పరిశోధనా పత్రాన్ని 5 ఆగస్టు 2026న శ్రీలంకలోని ఇన్ఫర్మాటిక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)లో సమర్పించారు. ఈ అంతర్జాతీయ సదస్సును మలేషియాలోని ఐ ఎన్ టి ఐ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నిర్వహించగా, శ్రీలంకలోని ఇన్ఫర్మాటిక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆతిథ్యం ఇచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, విద్యావేత్తలు, అధ్యాపకులు ఈ సదస్సులో పాల్గొని సుస్థిర విద్యకు సంబంధించిన అభివృద్ధి చెందుతున్న అంశాలపై అర్థవంతమైన చర్చలు జరిపారు. వారు సమర్పించిన పరిశోధనలో సమగ్ర, సాంస్కృతికంగా స్పందించే విద్యా విధానాల ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. విభిన్నమైన అభ్యాస అవసరాలను తీర్చగల సామర్థ్యంతో పాటు, సుస్థిర అభివృద్ధికి దోహదపడే విధంగా భవిష్యత్ ఉపాధ్యాయులను సిద్ధం చేయడంలో ఇటువంటి విద్యా విధానాలు కీలక పాత్ర పోషిస్తాయని అధ్యయనం వెల్లడించింది. భవిష్యత్ ఉపాధ్యాయులు కలిగి ఉన్న అభిప్రాయాలను పరిశీలించడం ద్వారా, సమానత్వం, విద్యార్థి-కేంద్రీకృత అభ్యాసం, సాంస్కృతిక వైవిధ్యాన్ని గౌరవించే బోధనా విధానాలు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు బోధన--అభ్యసన ప్రక్రియల్లో సుస్థిరతను సాధించేందుకు ఎంతో అవసరమని ఈ పరిశోధన స్పష్టం చేసింది. ఈ అంతర్జాతీయ పరిశోధనా పత్ర సమర్పణ ద్వారా హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిశోధనలో అత్యుత్తమతను ప్రోత్సహించడం, అంతర్జాతీయ స్థాయిలో విద్యా సహకారాలను బలోపేతం చేయడం, అలాగే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా విద్యా రంగంలో నూతన ఆవిష్కరణలకు తోడ్పడటంలో తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. ఈ విశిష్టమైన విజయాన్ని సాధించిన డా. రావుల కృష్ణయ్య, సాక్షి లకు హైదరాబాద్ విశ్వవిద్యాలయం హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది వారి భవిష్యత్ విద్యా, పరిశోధనా ప్రయాణం మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తోంది.



# నాగార్జునసాగర్‌లో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

-అధికారులతో కలిసి ఏర్పాటులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

-కృష్ణానది ఒడ్డున ఉన్న విజయ్ విహార్ ప్రాంగణంలో మహా యాగం



నిడమనూరు ,ఆగస్టు 8(ప్రజాజ్యోతి): ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలలో నీటి మట్టాలు పడిపోవడం , వర్షాలు ఆలస్యం కావడాన్ని దృష్టిలో ఉంచుకుని,రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వరుణ యాగాన్ని తలపెట్టింది. ఆగష్టు 10న నాగార్జునసాగర్ సమీపంలోని కృష్ణానది ఒడ్డున ఉన్న విజయ్ విహార్ ప్రాంగణంలో ఈ మహా యాగం నిర్వహించనున్నట్లు నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన అధికారులతో కలిసి వరుణయాగం నిర్వహించనున్న యాగశాల,ప్రవచన శాల,హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో,రాష్ట్రంలోని ప్రధానాలయాల నుంచి వచ్చిన 108 మంది అర్చకుల వేదమంత్రోచ్ఛారణల నడుమ ఈ నెల 10వ తేదీ ఉదయం 4 గంటలకు వరుణ యాగం ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ పవిత్ర యాగంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ నినో కారణంగా వర్షాలు లేక రాష్ట్రంలోని రైతాంగం అనేక ఇబ్బందులు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి,కృష్ణా నదులలో నీటి లభ్యత గణనీయంగా తగ్గిపోయిన తరుణంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,రైతులు బాగుండాలని సీఎం ఆశీస్సులతో ఈ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారమం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలతో పాటు పలువురు మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు సాగర్‌కు చేరుకోనున్నారని తెలిపారు. భక్తులు ఎక్కడి నుంచైనా యాగాన్ని వీక్షించేందుకు వీలుగా ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ యాగం ద్వారా వరుణ దేవుడు కరుణించి, రాష్ట్రంలోని జలాశయాలు, చెరువులు నిండుకుండలా మారుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పర్యటన అనంతరం జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి సీఎం పర్యటన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. యాగానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, శానిటేషన్,నిరంతర విద్యుత్ సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,లైటింగ్ మరియు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి విభాగం పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను ఇంచార్జీలుగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ, నల్గొండ అడిషనల్ ఎస్పీ రమేష్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి,ముఖ్యమంత్రి భద్రత అధికారులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ పర్యటన సాగర్ అభివృద్ధికి ఒక మైలురాయి

-రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి-కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి

-ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

-పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలాల పరిశీలన



నిడమనూరు,ఆగస్టు 8(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి నాగార్జునసాగర్ పర్యటన ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలవనుందని రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాగార్జున సాగర్ సందర్శన సందర్భంగా ప్రత్యేక ఆర్థిక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,జిల్లా ఎంపీ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిల ప్రత్యేక చొరవ వల్లే ముఖ్యమంత్రి పర్యటన సాధ్యమైందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కృషితో పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు,నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో వాక్ బ్రిడ్జి నిర్మాణానికి పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే, పైలాన్ కాలనీ,హిల్ కాలనీలలోని పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలాలను పరిశీలించామని చెప్పారు. గతంలో మిర్యాలగూడలో జరిగిన సీఎం సభలో ఎమ్మెల్యే చొరవతో నాగార్జునసాగర్ ప్రాంతంలోని నివాస గృహాలను జీవో 58,59 ద్వారా క్రమబద్ధీకరించి ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. పట్టణంలో రోడ్ల అభివృద్ధి పనులు కూడా అత్యంత వేగంగా జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పర్యాటక కేంద్రంగా నాగార్జునసాగర్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యువ ఎమ్మెల్యే నాయకత్వంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రత్యేకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ఇప్పటికే పర్యాటక రంగం దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న రోజుల్లో పర్యాటక రంగంలో ఈప్రాంతం మరింత శోభ సంతరించుకోనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా నారోజు కుమారస్వామి నియామకం

**పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడి**

**మర్రిగూడ, ఆగస్టు 08(ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు నారోజు కుమారస్వామిని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రోజున పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులను అధికారికంగా ప్రకటించింది.?ఈ సందర్భంగా శనివారం రోజు మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుమారస్వామి మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ కుమార్, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ నియోజకవర్గ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. **కార్యకర్తల కష్టానికి దక్కిన గుర్తింపు:**సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాకు దక్కిన ఈ పదవి క్షేత్రస్థాయిలో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసే ప్రతి బీజేపీ కార్యకర్త ఉమ్మడి శ్రమ ఫలితమే అని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల కోసం చేపడుతున్న కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటీకి



తీసుకెళ్తానని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి, బీసీల హక్కుల సాధనకు పోరాడుతూనే పార్టీ బలోపేతానికి, విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కుమారస్వామి నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మామిడి పరుశురాం, ఓబీసీ మోర్చా మాజీ మండల అధ్యక్షులు పగిళ్ల లింగస్వామి, బూత్ అధ్యక్షులు ఆమంచల దామోదర్, పంగ యాదయ్యల, బీజేపీ నాయకులు పంగ లక్ష్మణ్, పంగ శేఖర్, దండేటి మహేష్, అయితగోని శ్రీరామ్, ఈరగోని శివ తదితరులు పాల్గొన్నారు.

# ఖుదాబాక్స్ పల్లిలో ఘనంగా పండుగ సాయన్న జయంతి

**మర్రిగూడ, ఆగస్టు 08(ప్రజా జ్యోతి ):**మండలంలోని ఖుదాబాక్స్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రజాబంధు పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజాకార్ల, దొరల పెత్తందారీతనం, అవినీతికి వ్యతిరేకంగా పోరాడి పేదల హక్కుల కోసం నిలబడిన ధీరుడు సాయన్న అని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షుడు యాట యాదగిరి, ఉపాధ్యక్షుడు బట్టు రవి, కార్యదర్శి పొట్ట గిరి, డైరెక్టర్ కారింగు కొండలు, పొట్ట లక్ష్మయ్య, పొట్ట నరసింహ, గుడిమల్ల సత్తమయ్య, శీను, రాజు, శివ, మహేష్, శేఖర్, ముదిరాజ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడన్నల సంక్షేమాన్ని విస్మరించొద్దు

**పల్లె రవి కుమార్**

**- ఎల్లగిరి వద్ద చైతన్య యాత్రకు గీత కార్మికుల బ్రహ్మరథం**



**చౌటుప్పల్, ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి ) :**ఎన్నికల సమయంలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ డిమాండ్ చేశారు. 'గౌడన్నల చైతన్య యాత్ర'లో భాగంగా మండలంలోని ఎల్లగిరికి చేరుకున్న రవికుమార్ సహా యాత్ర నేతలకు ఎల్లగిరి, కొయ్యలగూడెం, పీపల్ పహాడ్ గ్రామాల గీత కార్మికులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గీత కార్మికులకు నెలకు రూ.4 వేల పింఛను ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. హక్కుల సాధన వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్మమ్మ భౌతికకాయానికి సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ నివాళులు

**- దహన సంస్కారాలకు రూ.10 వేల ఆర్థిక సాహాయం అందజేత**

**చౌటుప్పల్, ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి ):** స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన ఏలే లక్ష్మమ్మ అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా లక్ష్మమ్మ దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని మృతురాలి కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చేవెళ్లి శివకృష్ణ, మాజీ ఎంపీటీసీ



గంగాపురం గంగాధర్, పలువురు వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు పద్మశాలి కుల పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కులు, భవిష్యత్తు కోసం 'శిక్షా రేవల్యూషన్'

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ - యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ' చాత్రోన్ కీ గూంజ్ ' లైవ్ పోగ్రాం**

**-రాహుల్ ప్రసంగం కోసం భారీగా తరలివచ్చిన యువత**




**మిర్యాలగూడ, ఆగస్టు 08,( ప్రజాజ్యోతి ):** విద్యార్థుల హక్కులు, భవిష్యత్తు కోసం శిక్ష రెవల్యూషన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షా రేవల్యూషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారంమిర్యాలగూడ పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్‌లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాత్రోన్ కీ గూంజ్ (స్టూడెంట్స్ కాన్ క్లేవ్ ) కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ విద్యార్థులు,యువత, నిరుద్యోగులతో కలిసి రాహుల్ గాంధీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల గొంతుకను వినడం, వారి సమస్యలనుపరిష్కరించడం, నాణ్యమైన విద్యతో పాటుమెరుగైన భవిష్యత్తు అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థుల ఆకాంక్షలు,అభిప్రాయాలు, సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ విద్యా రంగంలో సమూల మార్పులుతీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఛాత్రోన్ కీ గూంజ్ ద్వారా




విద్యార్థులు, యువత తమ భవిష్యత్తు, విద్య, ఉపాధి తదితర అంశాలపై తమ గొంతును వినిపించే అవకాశంకలిగిందన్నారు. దేశ నిర్మాణంలో యువత, విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని, వారికి అన్ని విధాలుగా అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్‌కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు,వందలాదిమ ందివిద్యార్థులు,యువకులు,నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేయూత సామాజిక భద్రత పింఛన్ల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**-మున్సిపాలిటీ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి**




**భువనగిరి ఆగస్టు 8,(ప్రజాజ్యోతి):**చేయూత సామాజిక భద్రత పింఛన్ల కొరకు అర్హులైన అభ్యర్థులు భువనగిరి మున్సిపాలిటీ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని భువనగిరి మున్సిపాలిటీ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వితంతు,ఒంటరి మహిళ, దివ్యాంగులు,కల్లుగీత కార్మికులు,సికిల్ సెల్, తలసేమియా, హేమో ఫోలియా,బీడీ కార్మికులు,బీడీ టెకెదర్లు, బోదకాలు, డయాలసిస్,చేనేత కార్మికులు పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం,బ్యాంకు ఖాతా పుస్తకం,కుల ధ్రువీకరణ పత్రం,యు డి ఐ డి, సదరం ధ్రువీకరణ పత్రం జత చేయాలని,అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అదే విధంగా గతం లో దరఖాస్తు చేసుకున్న వాళ్ళు మళ్ళీ దరఖాస్తు చేసుకునే అవసరం లేదని అన్నారు.వార్డు ఆఫీసర్ లే స్వయంగా మీ ఇంటికి వచ్చి నూతన ఫార్మాట్ దరఖాస్తు పై సంతకాలు తీసుకొని ఇదివరకే లిస్ట్ లో ఉన్న వివరాలు పూర్తి చేస్తరని తెలిపారు..

# ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-9వ వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 08(ప్రజాజ్యోతి):** టీబీ రహిత తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,ఆరోగ్యంపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని 9వ వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న సూచించారు.సూర్యాపేట 9వ వార్డులోని పాత ఫైర్‌స్టేషన్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన టీబీ నిర్ధారణ పరీక్షలు, చిన్నారుల నెలవారీ టీకా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని పరిశీలించిన కౌన్సిలర్ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు,టీబీ నిర్ధారణ పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.వైద్యుల సూచనల మేరకు మందులను క్రమం తప్పకుండా వినియోగిస్తూ టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను తల్లిదండ్రులు నిర్ణీత సమయంలో తప్పనిసరిగా వేయించాలని తెలిపారు.సకాలంలో టీకాలు వేయించడం ద్వారా పిల్లలను పలు వ్యాధుల నుంచి రక్షించవచ్చని పేర్కొన్నారు.టీకాలు పిల్లల హక్కు కాగా,వాటిని సకాలంలో వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు.వార్డులోని ప్రతి కుటుంబం ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని,ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు,టీకా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న కోరారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్యాంపు ఇన్‌చార్జి ఉపేంద్ర,ఏఎన్ఎం వెంకటరమణ,ఆశా కార్యకర్త గంగ,అంగన్‌వాడీ టీచర్లు పద్మ,విమలమ్మ,వార్డు నాయకులు ఈదుల జానయ్య,వైద్య ఆరోగ్య సిబ్బంది,తల్లిదండ్రులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు

**రహదారి పనులు ఎక్కడివక్కడే!కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో చిత్తడిగా మారిన వెలుగుపల్లి ప్రధాన రహదారి**

**నరకయాతన పడుతున్న వాహనదారులు**



**తుంగతుర్తి, ఆగస్టు 8:(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుంచి వెలుగుపల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై అడుగడుగునా గుంతలు, బురద, డ్రైనేజీ నీటి నిల్వలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా రహదారి మొత్తం చిత్తడిగా మారి ప్రయాణం నరకప్రాయంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రెండు సంవత్సరాల క్రితం(13- 03- 2024)**

**శంకుస్థాపన..పనులు మాత్రం ఎక్కడివక్కడే!**

జాజిరెడ్డిగూడెం నుండి నుంచి మానాపురం తండా వరకు రహదారి విస్తరణ, అభివృద్ధి పనులకు రూ.20 కోట్ల వ్యయంతో రెండు సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే మందుల సామెల్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. దీంతో రహదారి రూపురేఖలు మారుతాయని, ప్రయాణ కష్టాలు తీరుతాయని ప్రజలు ఆశించారు. అయితే శంకుస్థాపన అనంతరం పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంతో ప్రజల ఆశలు నిరాశగా మారాయి.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే పనులు నిలిచిపోయాయని నాయకులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారి పనులు పూర్తికాకపోవడంతో వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా తయారైందని చెబుతున్నారు.

**డ్రైనేజీ లేక.. మురుగు నీటితో రహదారి చిత్తడి:**

రహదారి దుస్థితికి తోడు డ్రైనేజీ కాలువలు లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. రహదారి పక్కన ఉన్న నివాస గృహాల నుంచి మురుగు నీరు నిత్యం రోడ్డుపైకి ప్రవహిస్తుండటంతో ఆ ప్రాంతం ఎప్పుడూ బురదమయంగా మారుతోంది. వర్షపు నీటితో పాటు మురుగు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టి మురుగు నీరు రహదారిపైకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

**వాహనదారులకు తప్పని తిప్పలు:**

రహదారిపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలిచి ఉండటంతో గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు బురదలో జారిపడే ప్రమాదం ఉండగా, ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లే అంబులెన్స్‌లు, ఇతర వాహనాలకు సైతం ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.

**పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్:**

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకుని, నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పటివరకు కనీసం గుంతలను పూడ్చి, బురద, నీటి నిల్వల సమస్యను తొలగించేలా తాత్కాలిక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.శంకుస్థాపన జరిగి ఏడాదిన్నర దాటుతున్నా రహదారి పనులు పూర్తి కాకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని వెలుగుపల్లి, తుంగతుర్తి నుంచి వెంపటి మీదుగా రావులపల్లి ఎక్స్ రోడ్డు తండా వరకు ప్రధాన రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## పింఛను కోసం దరఖాస్తులు స్వీకరణ ప్రారంభం :ఇన్చార్జి ఎంపీడీవో

**నిడమనూరు,ఆగస్టు 08(ప్రజాజ్యోతి):ద**



నిడమనూరు మండలంలో చేయూత పింఛన్ల కోసం శనివారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇన్చార్జి ఎంపిడివో ఇమామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు, బోదకాలు, డయాలసిస్ బాధితులు, చేనేత కార్మికులు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు సంబంధిత పత్రాలతో ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలల్లో ,గ్రామ కార్యదర్శులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. వితంతువులు తహశీల్దార్ నివేదిక సమర్పించాలని తెలిపారు. అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాధిత వికలాంగుడికి పోలీసుల భరోసా

**-దాతల సహకారంతో ట్రై సైకిల్ అందజేసిన ఎస్ఐ నరేష్**




**హుజూర్ నగర్, ఆగస్టు 8:(ప్రజా జ్యోతి):** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు హుజూర్‌నగర్ పోలీసులు. పట్టణంలోని తిలక్‌నగర్ కాలనీకి చెందిన ఇందిరాల పిచ్చయ్యకు దాతల సహకారంతో నూతన ట్రై సైకిల్‌ను అందజేసి భరోసా కల్పించారు.పిచ్చయ్య గత నెలలో తన నివాసం బయట ట్రై సైకిల్‌ను పార్కింగ్ చేయగా, గుర్తుతెలియని వ్యక్తి వాహనంతో ఢీకొట్టడంతో అది తీవ్రంగా దెబ్బతిని వినియోగానికి పనికిరాకుండా పోయింది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పిచ్చయ్య పోలీసులను ఆశ్రయించారు.బాధితుడి పరిస్థితిని తెలుసుకున్న పోలీసులు స్పందించి, అతని దైనందిన అవసరాలకు ట్రై సైకిల్ ఎంతగానో అవసరమని గుర్తించారు. దాతల సహకారంతో నూతన ట్రై సైకిల్‌ను సమకూర్చి శనివారం హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ నరేష్ చేతుల మీదుగా పిచ్చయ్యకు అందజేశారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. దాతల సహకారంతో వికలాంగుడికి ట్రై సైకిల్ అందించడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో హుజూర్‌నగర్ టూ టౌన్ ఎస్ఐ హనుమాన్ నాయక్, ఏఎస్ఐ బలరాం రెడ్డి, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్యం అందించడమే కట్రం ఫౌండేషన్ లక్ష్యం

**-హెల్త్ చెకప్‌కు అనూహ్య స్పందన.. 130 ఓపీలు**



**నడిగూడెం, ఆగస్టు8, ప్రజా జ్యోతి:** గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో కట్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన మెగా హెల్త్ చెకప్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి 130 మంది ఓపీలు వచ్చినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. పేదలందరికీ వైద్యం అందించాలనే లక్ష్యంతో మెగా హెల్త్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు అన్ని రకాల మందులను ఉచితంగా అందించారు. అలాగే బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఈసీజీ తదితర వైద్య పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు.

# ఏఈఓలను పాత పద్ధతిలోనే ఇన్-సర్వీస్ బీఎస్సీ కి పంపాలి

**5శాతం సీట్ల కోటా కొనసాగించాలి-ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు వినతి చేసిన జిల్లా ఏఈఓల సంఘం**



మిర్యాలగూడ , ఆగస్టు 08,( ప్రజాజ్యోతి ): రాష్ట్ర సెంట్రల్ ఫోరం సూచనల మేరకు, ఇన్-సర్వీస్ బీఎస్సీ (అగ్రికల్చర్) ప్రవేశాలలో పాత విధానాన్ని కొనసాగిస్తూ ఏఈఓలను సీనియారిటీ ప్రాతిపదికన ఎంపిక చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన 5 శాతం ఇన్-సర్వీస్ కోటాను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ నల్లగొండ జిల్లా ఏఈఓల సంఘం ఆధ్వర్యంలో శనివారంశాసనమండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులుమాట్లాడుతూ, జి.ఓ.ఎం.ఎస్. నెం.250/2009 స్ఫూర్తికి అనుగుణంగా డిప్లొమా అర్హత కలిగిన ఏఈఓలకు ఇన్-సర్వీస్ బీఎస్సీ (అగ్రికల్చర్)లో అవకాశాలుకల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలవుతున్న విధానం వల్ల సీనియర్ ఏఈఓలు అవకాశాలు కోల్పోతుండటంతో జి.ఓ. నెం.250 యొక్క ఉద్దేశ్యందెబ్బతింటోందని,గత విద్యా సంవత్సరంలో 31 మంది ఏఈఓలకు అవకాశం కల్పించగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో కేవలం 19 సీట్లు మాత్రమే కేటాయించడం వల్ల అర్హులైన అనేక మంది ఏఈఓలు నష్టపోతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు . అందువల్ల పాత విధానాన్ని కొనసాగించి 5 శాతం ఇన్-సర్వీస్ కోటాను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ గోడును ప్రభుత్వానికి వినిపించాలంటూ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను కోరారు. ఈ కార్యక్రమం లో టీఎన్జీవో అనుబంధ సంఘం టి ఎ ఇ ఓ ఎ జిల్లా అధ్యక్షుడు అమరాజు లింగయ్య, జిల్లా కార్యదర్శి మాలావత్ రమేష్, ఏఈఓలు పాల్గొన్నారు.

# నీజ్ఞాపకాలు మరువలేం “లచ్చన్న”

**భావోద్వేగానికి గురై కంటతడి పెట్టిన ఎమ్మెల్యే.**

**లికాసం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించిన ఎమ్మెల్యే.వివిధ పార్టీల నేతలు.**



నెల్లికుదురు, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు అందించిన విశేష సేవలు సజీవంగానే నిలుస్తాయని జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోమని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ భావోద్వేగానికి గురై కడతడి పెట్టారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం నిరంతరం కృషి చేశారని ఎంతో భవిష్యత్తు ఉన్న యువ ప్రజా నాయకుడిని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ నేత కాసం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం ఆయన పేరుతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. శనివారం నెల్లికుదురు మండల కేంద్రం లోని రామన్నగూడెం గ్రామానికి చెందిన జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి ఇటీవల ఇటీవల అనారోగ్యంతో ఆకస్మిక మృతి చెందారు ఆయన స్వగ్రామమైన రామన్న గూడెంలో దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మహబూబాబాద్ శాసనస భ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, డిసిసి జిల్లా అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, డిసిసి మాజీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,రాష్ట్ర యువ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డిలు పాల్గొన్న సంతాప సమావేశంలో ఎమ్మెల్యేమురళి నాయక్ మాట్లాడుతూ,కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవి ధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో నెల్లికుదురు మండ ల అధ్యక్షులు ఎదల్ల యాద వరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు రమేష్ చందర్ రెడ్డి,మహబూబాద్ మున్సిపల్ చైర్మన్ గుగ్లోత్ జ్యోతి రమేష్ నాయక్, మండల మాజీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హెచ్. వెంకటేశ్వర్లు, ఇనుగుర్తి మండల అధ్యక్షులు బైరి అశోక్ గౌడ్,కేసముద్రం మండల అధ్యక్షులు సమ్మిగౌడ్,గూడూరు మండల అధ్యక్షులు బాలాజీ నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కాసం రంజిత్ రెడ్డి, చీకటి జగదీష్ గౌడ్, ఆకుతోట సతీష్, రావుల సతీష్, మద్ది రాజేష్ వివిధ పార్టీల నేతలు మదన్ లాల్ చందు రాజ్ కుమార్,కాసం వెంకటేశ్వర్ రెడ్డి,సుందర్ నాయ క్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షు లు బాలాజీ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి,నియో జకవర్గ పలు గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు మహబూబాబాద్ పట్టణ పలు వార్డుల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన మోడీ ప్రభుత్వం

**సిపిఐ నాయకులు పాదయాత్ర**




డోర్నకల్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి : ప్రతిపక్షాలను అణచివేయడానికి రాజ్యాంగ వ్యవస్థలను మోడీ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని, ఈ దివాళాకోరు ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి డిమాండ్ చేశారు. డోర్నకల్ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సెంటర్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ప్రచార యాత్రను జిల్లా కార్యదర్శి బి. విజయసారధి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 12 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేశారని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేదని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షల పేపర్లను లీక్ చేస్తున్నారని, వ్యవసాయ కార్మికుల ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. దేశంలో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయికి చేరాయన్నారు. 1 శాతం ఉన్న కుబేరుల వద్ద 46 శాతం సంపద పోగుపడితే.. 50 శాతం ఉన్న అట్టడుగు వర్గాల ప్రజల వద్ద కేవలం 3 శాతం సంపద మాత్రమే ఉండటం మోడీ పాలనకే సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ బ్యాంకులకు వందల కోట్ల రూపాయలు ఎగనామం పెట్టి విదేశాలకు పారిపోయిన కార్పొరేట్ శక్తులను వెనక్కి తీసుకురావడంలో, నల్లధనాన్ని వెలికితీయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించలేక ప్రజలపై భారం మోపుతున్న ఈ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదని తీవ్రంగా ధ్వజమెత్తారు. అనంతరం డోర్నకల్ పట్టణం నుండి ప్రారంభమైన సిపిఐ బృందం పాదయాత్ర ఉయ్యాలవాడ, వెన్నారం, బూరుగుపాడు మీదుగా గొల్లచర్ల గ్రామం వరకు ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తురక రమేష్, పట్టణ కార్యదర్శి ఎల్లావుల నరసింహారావు, నాయకులు కె. ప్రబేష్, ప్రభాకర్, బుర్ర సమ్మయ్య, కలగూర నాగరాజు, రేపాకుల పాపయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**రహదారిపై గుంతలు పుడ్చే**

# కార్యక్రమం చేపట్టిన సర్పంచ్

**గుగులోత్ శాంతి కిషన్ నాయక్**

**బయ్యారం,ఆగస్టు 8. ప్రజాజ్యోతి**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో అధ్వానంగా మారిన రహదారిపై ఏర్పడిన గుంతలను గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శనివారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఈ పనులు చేపట్టారు. వర్షాకాలంలో కురిసిన వర్షాలకు రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనదారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తాత్కాలికంగా గుంతలను పూడ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాంబాబు,వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.